మీ ఆత్మీయులలో...స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 10-08-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 283 పేజీలు : 8 వెల : 1 రూపాయి

వైఎస్సార్ జగనన్న సమగ్ర భూ సర్వేతో పాటు..

# వక్ఫ్ ఆస్తులను కూడా సర్వే చేయాలి

### కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు సీఎం జగన్ ఆదేశం



అమరావతి: వక్ఫ్ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వక్ఫ్ భూములపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని సూచించారు. మైనారిటీ సంక్షేమశాఖపై సీఎం వైఎస్ జగన్ సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో భాగంగా.. భూముల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే అంశాన్ని పరిశీలించాలన్నారు.

వైఎస్సార్ జగనన్న సమగ్ర భూ సర్వేతో పాటు.. వక్ఫ్ ఆస్తులను కూడా సర్వే చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**మైనార్టీలకూ సబ్ ప్లాన్ కోసం చర్యలు తీసుకోవాలి**

మైనార్టీలకు కొత్త శ్మశానవాటికల ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది ప్రాధాన్యతాంశంగా తీసుకుని వాటి నిర్మాణాలు చేపట్టాలని, ఇమామ్‌లు, మౌజమ్, పాస్టర్లకు సకాలంలో గౌరవ వేతనాలు చెల్లించాలని తెలిపారు. మైనార్టీలకూ సబ్ ప్లాన్ కోసం సంబంధించిన చర్యలు తీసుకోవాలని, మైనార్టీశాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మైనార్టీ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. కర్నూలులో ఉర్దూ వర్శిటీ పనులను నాడు -నేడు తరహాలో చేపట్టాలని, ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని సీఎం అధికారుకు సూచించారు.

**విజయవాడ - గుంటూరు పరిసరాల్లో హజ్ హౌస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**

ఉర్దూ అకాడమీ అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధి చేయాలని, షాదీఖానాల నిర్వహణను మైనార్టీశాఖకు బదిలీ చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. మైనార్టీశాఖలో ఖాళీ పోస్టుల నియామకాలను.. ఆర్థిక శాఖతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.

. విజయవాడ - గుంటూరు పరిసరాల్లో హజ్ హౌస్ నిర్మాణానికి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హజ్ కమిటీలు, వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని, గుంటూరు జిల్లా గత ప్రభుత్వ హయాంలో తరువాయి 2లో..

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ఏజెన్సీ సమస్యలు సీఎం దృష్టికి
- సీఎం జగన్ గిరిజన పక్షపాతి
- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలునాయుడు



పాడేరు : ఆదివాసుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం విప్ వి. మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు అన్నారు. సోమవారం స్థానిక తలారి సింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి కుటుంబాల తరపున ఏజెన్సీలో సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. గిరిజనుల ఆర్థిక స్థితి మార్చడానికి సీఎం జగన్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. గిరిజన విద్యాభివృద్ధికి జగనన్న వసతి, దీవెన విద్య దీవెన కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. 2004 నుంచి 2009 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అడవి హక్కుల పట్టాల పంపిణీ శ్రీకారం చుట్టారన్నారు. ఆయన ఆశయాలను తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారు. గిరిజన కుటుంబాల స్థితిగతులను మార్చడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున్, ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ చేస్తున్న కృషిని ప్రశంసించారు .గిరిజన ప్రాంతంలో పని చేస్తున్న అధికారులు మైదాన ప్రాంతాలకు తరువాయి 2లో..

**వియంఆర్డిఏ భూములు మరియు స్థలాల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు**



విశాఖపట్నం : వియంఆర్డిఏ సమావేశ మందిరంలో జరిగిన ఎస్టేట్ మరియు భూసేకరణ విభాగాల సమీక్ష అనంతరం మెట్రోపాలిటన్ కమీషనర్ కె వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ విశాఖ అభివృద్ధిలో ప్రధాన భాగంగా వియంఆర్డిఏకి చెందిన భూములు మరియు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించుకోనే తరువాయి 2లో..

# జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి

### రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : జిల్లాలో పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక సర్క్యూట్ హౌస్ లో మంత్రి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రుషికొండ హరిత రిసార్ట్ ప్రాంతంలో ఫైవ్ స్టార్ ప్లస్ హోటల్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం హరిత రిసార్ట్ లో 59 రూమ్ లున్నాయని వాటిలో 34 రూమ్ లు 1984-89 మధ్యలో నిర్మించినవని మిగతా 25 గదులు 2002 సంవత్సరంలో నిర్మించారని వాటిని తొలగించి ఆ ప్రదేశంలో ఫైవ్ స్టార్ ప్లస్ హోటల్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 1.44 లక్షల చదరపు అడుగులు అభివృద్ధి చేస్తామని, మొదటి దశలో 92 కోట్లు, రెండవ దశలో 72 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. 15 నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తరువాయి 2లో..

# ఏపీలో కొత్తగా 1,413 కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 85,283 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,413 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 18 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,549 కు చేరింది. గత 24 గంటల్లో 1,795 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,50,623 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సోమవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం19,549 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 19,83,721 కి చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,52,47,884 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.




# జల విద్యుత్ ఉత్పాదనపై... కేఆర్ఎంబీ ఆదేశాలను పట్టించుకోని తెలంగాణ

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్ట్‌లలో జల విద్యుత్ ఉత్పాదనను నిలిపివేయాలంటూ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) పలు దఫాలుగా జారీ చేసిన ఆదేశాలను తెలంగాణ ప్రభుత్వం బేఖాతరు చేసిందని జల శక్తి శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్‌సింగ్ పటేల్ ప్రకటించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ కేఆర్ఎంబీకి ఇండెంట్ పెట్టకుండా శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్ట్‌లలో తెలంగాణ ఏకపక్షంగా జల విద్యుత్ ఉత్పాదన చేస్తున్నట్లుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గత జూలై 5న జల శక్తి మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు మంత్రి తెలిపారు. శ్రీశైలం లెఫ్ట్ పవర్ హౌస్‌లో విద్యుత్ ఉత్పాదనను నిలిపివేయాలంటూ గత జూన్ 17న లేఖ ద్వారా తెలంగాణ జన్‌కోను ఆదేశించింది. జల విద్యుత్ ఉత్పత్తి కోసం నీటి వినియోగంపై కేఆర్ఎంబీ తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు విద్యుత్ ఉత్పాదన చేయవద్దని ఆ లేఖలో సూచించినట్లు మంత్రి తెలిపారు. అయినప్పటికీ శ్రీశైలం లెఫ్ట్ పవర్ హౌస్‌తోపాటు నాగార్జున సాగర్ డామ్, పులిచింతల ప్రాజెక్ట్‌ల నుంచి తెలంగాణ జెన్‌కో విద్యుత్ ఉత్పాదనను కొనసాగిస్తూనే ఉన్నందున దీనిని వెంటనే నిలిపివేయాలని కోరుతూ జూలై 15న కేఆర్ఎంబీ తెలంగాణ జెన్‌కో అధికారులను ఆదేశించింది. జల తరువాయి 2లో..

# సచివాలయాలను సందర్శించిన నగర మేయర్



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి వార్డు కోర్పరేటర్ ఉరుకూటి నారాయణరావుతో కలసి 3వ జోన్ 29వ వార్డులోని 1086117, 178, 179 సచివాలయాలను సందర్శించి కార్యదర్శుల బయోమెట్రిక్ హాజరు, మూమెంట్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సచివాలయాలలో ప్రభుత్వ సేవలు వివరాల పట్టిక, సూచిక బోర్డులను, అత్యవసర సేవల ఫోన్ నెంబర్ల వివరాలను, కోవిడ్ నియంత్రణ నియమావళి పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు పౌరులకు అందాలనే ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థనుల ప్రవేశపెట్టారని, దానిని నిర్వీర్యం చేయరాదని, కార్యదర్శులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం స్థానికంగా నివాసం ఉండి ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. కార్యదర్శులు సెలవు పెట్టదలచినచో, ఏమైనా మీటింగులకు వెళ్ళవలసి వచ్చినప్పుడు జోనల్ కమిషనర్ కు తెలియపరచాలని, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా ఉండాలని, కార్యదర్శులు విధులపై బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో పనియొక్క పూర్తి వివరాలు నమోదు చేయాలని, ప్రజలు పెట్టుకున్న ఆర్జీలను సకాలంలో నమోదు చేసి పై అధికారులకు పరిష్కారం కొరకు పంపాలని, సంక్షేమ పథకాల కొరకు వచ్చిన అర్హులైన లబ్ధిదారులు నిరాశతో వెనక్కి వెళ్ళకూడదని మేయర్ సూచించారు.

# ముస్లింలకు అధిక ప్రాధాన్యత కల్పించింది సీఎం జగన్

*26వవార్డులో మస్జీద్-ఏ-నూర్ వేల్ఫేర్ అసోసియేషన్*

*నూతన భవనం ప్రారంభోత్సవంలో కె.కె రాజు*



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం 26 వ వార్డు చిన్నూరు గ్రామం మస్జీద్-ఏ-నూర్ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ మైనార్టీలకు అండగా నిలబడి మైనార్టీలు అన్ని రంగాల్లో ముందుకునడవాలి సామాజికంగా గాని,ఆర్థికంగా గాని,రాజకీయంగా గాని మైనార్టీలు బలపడాలని కోరుకున్న ఏకైక ముఖ్యమంత్రి ఆనాడు స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి వర్యులు కీ'' వై.యస్ రాజశేఖర్ రెడ్డిని మళ్ళీ ఈనాడు వారి తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలు సంక్షేమానికి ఏవిదంగా కృషిచేస్తున్నారో మనందరికీ తెలిసిన విషయమేనని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా అంజాద్ భాషా ని నియమించి మైనార్టీల పట్ల తనకున్న ప్రేమను చాటారని అన్నారు.మైనార్టీలకు ఆనాడు స్వర్గీయ కీ'' వై.యస్ రాజశేఖర్ రెడ్డి 4 శాతం రిజర్వేషన్ తీసుకువస్తే ఈనాడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి బిసి,యస్సి,ఎస్టి,మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తే అందులో అత్యధిక ప్రాధాన్యత మైనార్టీలకు కల్పిస్తున్నారని అన్నారు.

కావున మీ అందరి చల్లని ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి పై ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, అల్లు శంకరావు,14వార్డు కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు,ఫారుకి, 26వార్డు అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మీ,పోతు సత్యనారాయణ,ముక్క శ్రావణి,యాసిన్, నవాబ్,బాబ్ జాన్,సునీల్, గండ్రేటి రవి బాబు,శ్రీను,సూర్యప్రకాష్,మస్జీద్-ఏ-నూర్ వేల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రుల నిర్వహణపై గీతం ఎంబిఎ కోర్సు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి హెల్త్‌కేర్ మరియు హస్పిటల్ మేనేజ్‌మెంట్ పై ఎంబిఎ కోర్సు నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ డీన్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు తెలిపారు. వైద్య ఆరోగ్య రంగం అంసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రుల నిర్వహణలో నిపుణులైన మానవ వనరులను తయారు చేయుడానికి కొత్తగా ఈ కోర్సును రుపొందించామన్నారు. డిగ్రీలో 50 శాతం మార్కులు ఉత్తీర్ణలైన వారు ఈ కోర్సుకు ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్షలలో లేదా రాష్ట్ర స్థాయిలో జరిగే ఐ-సెట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు నేరుగా ప్రవేశం పొందవచ్చునన్నారు. ఈ నెల 17,18 తేదీలలో జాతీయ స్థాయిలో గీతం నిర్వహించే ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఆగస్టు 15వ తేదీలోగా గీతం వెబ్‌సైట్ ద్వారా www.gitam.edu ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.

# వియంఆర్డిఏ భూములు మరియు స్థలాల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు



దిశగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా మండలాల వారీగా సంస్థకు చెందిన భూముల ప్రస్థుత స్థితిగతులపై సర్వే చేయించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వియంఆర్డిఏ నూతన ఐటీ ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, సుపరింటెండింగ్ ఇంజనీర్ కే రామ్మోహన్ రావు, ఎస్టేట్ అధికారి లక్ష్మ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ సోమ శేఖర్, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి

వస్తున్న ఆదాయం కంటే మరింత అధిక ఆదాయం వస్తుందని, విశాఖపట్నం ఒక టూరిజం హబ్ గా వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నదని, త్వరలో విశాఖపట్నం- భోగాపురం కు ఆరు లైన్ల రోడ్లు రానున్నాయన్నారు. ఫైవ్ స్టార్ ప్లస్ హెూటల్ నిర్మాణం పూర్తియ్యేవరకు హరితా రిసార్ట్స్ ఉద్యోగులు ఆందోళన చెందవద్దని, వారి ఉద్యోగ భద్రత కోసం ఆలోచిస్తామని, పర్యాటక శాఖకు సంబందించి 36 హెూటళ్లు ఉన్నాయని వాటిలో ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తామని మంత్రి స్పష్టం చేసారు. ఈ విలేఖరుల సమావేశంలో నగర మేయర్ జి.వెంకటహరికుమారి, శాసన సభ్యులు తిప్ప నాగిరెడ్డి, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు , పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వీరుమామ ట్విన్స్ ద్యుమన్, ద్యుతి మొదటి పుట్టిన రోజు వేడుకలు



విశాఖపట్నం : ప్రముఖ ఈవెంట్ డైరెక్టర్ , వన్డర్ బుక్ అఫ్ రికార్డ్స్ ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధి , సినీ నిర్మాత గా ఉన్న వీరుమామ సూపర్ ట్విన్స్ పుట్టినరోజు నాడు 100 మంది నిరుపేదలకు వస్త్రాలు పంచిపెట్టి సాయంత్రం కుటుంభం తో అట్టహాసంగా జరిగింది. తన పిల్లలు ఎప్పుడు సహాయ కార్యక్రమాలు లో ముందు ఉండేలా పెంచుతానని వీరుమామ తెలిపారు.

## వైకాపా కౌన్సిలర్ దారుణ హత్య

సూళ్లూరుపేట: నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం 16వ వార్డు కౌన్సిలర్ తాళూరు సురేశ్(40) హత్యకు గురయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. కౌన్సిలర్ సురేష్‌కు సోమవారం జన్మదినం కావడంతో కుటుంబ సభ్యులతో తన సొంత వాహనంలో తిరుమలకు వెళ్లి దేవుడిని దర్శించుకుని సాయంత్రం సమయంలో సూళ్లూరుపేటకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులను ఇంటి వద్ద వదిలి కారును తీసుకొని రైల్వే క్యాబిన్ రోడ్డులో ఉన్న పార్కింగ్ స్థలానికి వెళ్లారు. ఆయన వెళ్లి గంట దాటినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతూ పార్కింగ్ స్థలం వద్దకు చేరుకున్నారు. అక్కడికి వెళ్లి చూడగా సురేష్ శరీరమంతా కత్తి పోట్లకు గురై విగతజీవిగా పడి ఉన్నాడు. వెంటనే చుట్టుపక్కల వారికి తెలియజేసి పోలీసులకు సమాచారం అందించారు.

# ఎంఎస్ఎంఇ టెక్నాలజీ కేంద్రంలో డిప్లమా కోర్సులు

శ్రీకాకుళం : విశాఖపట్నం ఎంఎస్ఎంఇ టెక్నాలజీ కేంద్రంలో అడ్వాన్స్ డు డిప్లొమా కోర్సులను నిర్వహిస్తున్నామని టెక్నాలజీ కేంద్రం డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేస్తూ అచ్చుతాపురం ఎస్ సి జెడ్ లో 20 ఎకరాల స్థలంలో ఎం.ఎస్.ఎం.ఇ టెక్నాలజీ కేంద్రం నెలకొల్పడం జరిగిందని, ఉన్నత అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంజనీరింగ్, సాంకేతిక విద్యను అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఏఐసిటిఇ అనుమతించిన అడ్వాన్స్ డు డిప్లొమా ఇన్ డై అండ్ మౌల్డ్ మేకింగ్ (ఏడిఎంఎం), అడ్వాన్స్ డు డిప్లొమా ఇన్ మెకట్రానిక్స్ అండ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్ (ఏడిఎంఐఎ) కోర్సులను 2021 విద్యా సంవత్సరానికి రెగ్యులర్ కోర్సులను అందిస్తున్నామని ఆయన చెప్పారు. రెండు కోర్సులలో ఏడిఎంఎం కోర్స్ నాలుగు సంవత్సరాల వ్యవధి, ఏడిఎంఐఎ కోర్సు మూడు సంవత్సరాల వ్యవధి కలిగి ఉందని ఆయన తెలిపారు. ఈ కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉండటం కాకుండా నూటికి నూరు శాతం ప్లేస్మెంట్స్ సహాయం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కోర్సుల వివరాలకు ఎం.కాలేబు 9949319237, కే.రాజేష్ 9515397553 ఫోన్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.

మొదటి పేజీ తరువాయి

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

డిప్యూటేషన్ వేయకూడదని సూచించారు.అనంతరం

సభాధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోందన్నారు. గిరిజన ఆచార, వ్యవహారాలు ,రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను రక్షణకై ఆదివాసి దినోత్సవం దోహదపడుతుందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి జగన్ గిరిజన పక్షాన నిలిచి అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్షా 13 వేల మందికి గిరిజనులకు ఒక లక్ష 94 వేల ఎకరాల అటవీ భూములకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. 500 కోట్ల రూపాయలతో పాడేరులో వైద్య కళాశాలను మంజూరు చేసి, పనులను ప్రారంభించారన్నారు.మహిళా సాధికారత నిర్వచనం చెప్పి చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. పరిపాలనలో ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందించడానికి గ్రామ వాలంటర్, గ్రామ సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి తీసుకు తెచ్చారన్నారు.

**కష్టపడి పని చేస్తా జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన మీద ఉంచిన అంచనాలను విఫలం కాకుండా కష్టపడి పని చేసి అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. రానున్న మూడేళ్లలో ప్రతి గిరిజన గ్రామానికి రోడ్లు నిర్మిస్తామన్నారు. మన్యంలో 400 గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయం లేదని, వచ్చే నాలుగేళ్లలో పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామన్నారు .వీటికి అవసరమైన డిపిఆర్ తయారుచేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. పాఠశాలలకు మహర్దశ పట్టిందని, మనబడి నాడు-నేడు 502 పాఠశాలల అభివృద్ధి పనులను ఈ నెల 16 తర్వాత శ్రీకారం చుడుతున్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా 4716 మంది రైతులకు 6,200 32 ఎకరాల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రి ,అరకు ఏరియా ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉందని, ఇక్కడ రెండు నెలలు సిబ్బందిని నియమిస్తామన్నారు. రెండవ దశ లో నేర్చుకున్న పాఠాలు పునరావృతం కాకుండా మూడవ దశ తగిన చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 22 లక్షల మందికి వ్యాక్సిన్లు వేశామన్నారు. ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి పేద గిరిజన కుటుంబానికి రెండెకరాల భూమి అందించాలని ముఖ్య మంత్రి ఆదేశించారని, ఆ మేరకు 55817 మందికి 81 575 ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. భూమికి ఇచ్చి వదిలేయకుండా, ఆయా భూములను అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. 500 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వైద్య కళాశాల శరవేగంగా జరుగుతుందన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం ప్రతి మండల కేంద్రంలో బర్త్ వెయిటింగ్ హాల్ ,స్కానింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించి, రైతు బజార్ లో విక్రయించి మంచి గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు చేపట్టడం పెడతామన్నారు. రెండు వేల మెట్రిక్ టన్నుల పైన్ ఆపిల్ పండ్లను విశాఖపట్నం రైతు బజార్ లకు తరలించామన్నారు. మన్యంలోని పెదబయలు, వంజంగి, సుజన కోట పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఇబ్బందులను అధిగమించడానికి ఏజెన్సీ 11 మండలాల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. రెండు వేల మందికి ఆధార్ నవీన్ అన్న చేయడం జరిగిందన్నారు.

అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు రహదారులు సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన ప్రాంతంలోని పాఠశాలలకు క్రీడ సామగ్రి సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఆదివాసి నిరుద్యోగ యువతకు పాడేరులో పోటీ పరీక్షలకు శిక్షణ అందించాలన్నారు. సోలార్ తాగునీటి పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసి తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమానికి ముందుగా అల్లూరి సీతారామరాజు గాం మల్లుదొర, గాం గంటందొర, మగ్రి కామయ్య, చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తన మొట్టమొదటి జీతంతో ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గాం మల్లు దొర విగ్రహాన్ని ఆవిష్కరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు. ఆదివాసి దినోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సంస్కృత ,నృత్యాలు అలరించాయి. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ప్రభుత్వ విప్ సొంత నిధులతో నగదు బహుమతులను అందజేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన గిరిజన నేతలు ఆర్ ఎస్ దొర, బరిసింగి బాలం నాయుడు, సార్ర పుష్ప, జవ్వాది లింగమూర్తి, జన్ని చంద్రకళ, ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన రాంబాబు లను సన్మానించారు. అనంతరం మహిళా సంఘాలకు నాలుగు కోట్ల 16 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు. ఆదివాసి దినోత్సవం సందర్భంలో మైదానంలో ప్రభుత్వ శాఖల స్టాల్స్ ను సందర్శించి తిలకించారు. ఈ కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ వి అభిషేక్, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు నర్సింగరావు ,రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, మాజీ మంత్రి మత్సరాస మాణి కుమారి, పాడేరు చింతపల్లి అరకు ఏఎంసీ చైర్మన్ గాయత్రి దేవి, జల్లి అలియా రాణి ,పాడేరు, చింతలవీధి, సర్పంచులు కె ఉషారాణి ,వంతల సీతమ్మ ,పలు శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జల విద్యుత్ ఉత్పాదనపై... కేఆర్ఎంబీ ఆదేశాలను పట్టించుకోని తెలంగాణ

విద్యుత్ ఉత్పాదనల కోసం వినియోగించే నీరు సాగు, తాగు నీటి అవసరాలకు మాత్రమే వినియోగించడానికి ఉభయ రాష్ట్రాలు అంగీకరించినందున కేవలం జల విద్యుత్ ఉత్పత్తికి నీటిని వినియోగించడం తగదని కూడా కేఆర్ఎంబీ స్పష్టం చేసినట్లు మంత్రి చెప్పారు. కేఆర్ఎంబీ రాసిన లేఖలపై తెలంగాణ జెన్‌కో (హైడల్) డైరెక్టర్ జూలై 16న ప్రత్యుత్తరమిస్తూ జల విద్యుత్ ఉత్పాదన చేయాలని తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకే తాము విద్యుత్ ఉత్పాదన చేస్తున్నట్లు కేఆర్ఎంబీకి తెలిపారని మంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పాదన కోసం నీటిని వినియోగించేందుకు కేఆర్ఎంబీ ఆదేశాలు జారీ చేసే వరకు శ్రీశైలం లెఫ్ట్ పవర్ హౌస్, నాగార్జున సాగర్ డామ్, పులిచింతల ప్రాజెక్టులలో విద్యుత్ ఉత్పాదన కోసం నీటి విడుదలను నిలిపివేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కేఆర్ఎంబీ జూలై 16న రాసిన లేఖలో తెలంగాణ ప్రభుత్వాన్ని కోరినట్లు జల శక్తి మంత్రి తెలిపారు. అయినప్పటికీ కేఆర్ఎంబీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జల విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో కేఆర్ఎంబీకి కల్పించిన అధికారాలను సద్వినియోగం చేసే దిశగా కేఆర్ఎంబీ పరిధిని నిర్దేశిస్తూ జూలై 15న గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. దీని వలన బోర్డు మరింత సమర్ధవంతంగా పని చేసే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రబోధి బొగ్గు గనులు**

విశాఖ స్టీల్ ప్లాంట్(ఆర్ఐఎన్ఎల్)కు జారండ్‌లోని రబోధి బొగ్గు గనులు కేటాయిస్తూ 2019లోనే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కోకింగ్ కోల్ లభించే రబోధి బొగ్గు గనిని ఆర్ఐఎన్ఎల్‌కు కేటాయిస్తున్నట్లుగా నామినేటెడ్ అథారిటీకి 2019 డిసెంబర్ 16న ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆర్ఐఎన్ఎల్‌కు అలాట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వాలని కూడా ఆ ఆదేశాలలో స్పష్టంగా కోరడం జరిగింది. ఆర్ఐఎన్ఎల్‌కు బొగ్గు గనులను కేటాయించాలని కోరుతూ బొగ్గు మంత్రిత్వ శాఖకు పలు దఫాలుగా విజ్ఞప్తులు వచ్చిన విషయం వాస్తవమే. ఆ విజ్ఞప్తుల మేరకే ఆర్ఐఎన్ఎల్‌కు రబోధి గనుల కేటాయింపు జరిగింది. అయితే ప్రభుత్వ రంగ సంస్థలలో కొన్నింటిని వ్యూహాత్మక విక్రయం చేయాలన్న ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సిఫార్సుల మేరకు ఆర్ఐఎన్ఎల్‌లోని నూరు శాతం ప్రభుత్వ పెట్టుబడులను ఉపసహంరించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. మార్చి 2022 నాటికి సాలూరు బైపాస్ రోడ్డు పూర్తి... న్యూఢిల్లీ, ఆగస్టు 9: రాయపూర్-విశాఖపట్నం సెక్షన్ జాతీయ రహదారి 26లో భాగంగా సాలూరు టౌన్ వద్ద బైపాస్ రోడ్డు నిర్మాణం 2022 మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ కోవిడ్ లాక్‌డౌన్ పరిస్థితుల కారణంగా బైపాస్ నిర్మాణం పనులలో జాప్యం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం 32 శాతం బైపాస్ పనులు జరిగాయని గడువులోగా నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు.

**వైఎస్సార్ జగనన్న సమగ్ర భూ సర్వేతో పాటు.. వక్ఫ్ ఆస్తులను కూడా సర్వే చేయాలి**

అర్థాంతరంగా నిలిచిపోయిన క్రిస్టియన్ భవన్ పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ అధికారును ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి (మైనార్టీ సంక్షేమశాఖ) అంజద్ బాషా, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి గంధం చంద్రుడు, మైనార్టీ సంక్షేమశాఖ కమిషనర్ కె శారదా దేవి, ఏపీ సెంటర్ ఫర్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ సీఈఓ పి రవి సుభాష్, ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ అండ్ ఎండీ అలీం బాషా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## చోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా దేవర రవి కుమార్



చోడవరం అసెంబ్లీ నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షు డిగా నియామకం అయిన దేవర రవి కుమార్

చోడవరం : తెలుగుదేశం పార్టీ చోడవరం అసెంబ్లీ నియోజక వర్గ తెలుగు యువత అధ్య క్షుడిగా గంధవరం పంచాయతీ ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవర రవికుమార్ నియా మకమైన ట్లు చోడవరం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్ తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్య క్షులు పిబివిఎస్ఎన్ రాజు ఈ మేరకు సోమ వారం ఉత్తర్వులు జారీ చేసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవర రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గా ఎంపిక చేసినందుకు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర తెలుగు యువత, జిల్లా తెలుగు యువత అధ్యక్షులకు, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జి తాతయ్య బాబు ఇతర టిడిపి ముఖ్య నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా మీసాల రఘు అధ్యక్షతన బట్టల షాపు ప్రారంభం



విశాఖపట్నం : జగదాంబ జంక్షన్ లో కె 3000 షాప్ వెనుక భాగంలో సప్లై స్టూడియోస్ (డ్రెస్సింగ్ ఈస్ ఏన్ ఆర్ట్) బట్టల షాప్ (ఓనర్ & ప్రొపరైటర్ మీసాల రఘు, అధ్యక్షతన)ను ప్రారంభించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్కువ/సరసమైన ధరలలోనే బ్రాండెడ్ & నాణ్యమైన బట్టలు అందరికి అందుబాటులో ఏర్పాటు చేశారని తెలిపారు. రాబోయే కాలంలో మరో రెండు షాపులు ఓపెన్ చేసి ప్రజల మన్నలను పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు 30వార్డ్ కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, వైస్సార్సీపీ 30వార్డ్ ప్రెసిడెంట్ దసమంతుల మాణిక్యాల రావు, 29వవార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, పెంటపల్లి సత్యనారాయణ, వద్దాడి దిలీప్, రమేష్, చిన్ని, కోన శంకర్, రవితేజ, షాప్ ఓనర్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టేకు దుర్గా ఇంఛార్జి నారాయణ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ సెలక్షన్ పోటీలు



విశాఖపట్నం : రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ సెలక్షన్ పోటీలు శనివారం రాష్ట్ర కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ టేకు దుర్గా ఇంఛార్జి నారాయణ రావు నిర్వహించారు. 35వ వార్డు జివియంసి ప్రైమరీ పాఠశాల లో రాష్ట్ర 13 జిల్లాల నుంచి వచ్చిన 18 టీం లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, చేయుత ఫౌండేషన్ ఛైర్మన్ పిరికిట్ల రాము, జిల్లా కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ టేకు అశోక్ పాల్గొన్నారు. 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు మాట్లాడుతూ దేశానికి పేరు ప్రఖ్యాత లు తెచ్చే బాధ్యత ప్రతి ఒక స్పోర్ట్స్ పర్సన్ భుజాన ఉన్నాదని చెప్పారు. గెలుపు ఓటమీ కి ఒక్క సెకను చాలు అని ఆ ఒక్క సెకను ఓపిక గా ఉంటే గెలుపు ఖాయమని, ఒక ప్రభుత్వ ఉద్యోగం కోసం మెరిట్ లేకుండా సంపాదించ గల అవకాశాలు స్పోర్ట్స్ రిజర్వేషన్లలో ఉన్నాయి అని అన్నారు.

## భారతీయ సంపదను దోచిపెడుతున్నారు




గాజువాక : భారత సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతూ, భారతీయులను ఆందోళనకు ప్రధాని నరేంద్ర మోదీ గురిచేస్తు న్నారని జిల్లా ఇంటక్ నాయకులు భోగవల్లి నాగభూషణం ఆవేదన చెందారు. నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తు అఖిల పక్షల కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు సేవ్ ఇండియా కార్యక్రమానికి సోమవారం పిలుపు నిచ్చారు. దీనిలో భాగంగా ఇంటక్ ఆధ్వర్యంలో హెచ్పీసీఎల్ గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రధాని దేశంలో గల ప్రభుత్వ రంగ సంస్థలు అదానీ, అంబానీ లాంటి బడా బాబులకు అప్పజెప్పలనే యోచనలో ఉన్నారని ఆరోపించారు.

విశాఖ ఉక్కు జోలికొస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ఇంటక్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసుపల్లిని కలిసిన బొద్దపు



పరవాడ : విశాఖపట్నం దక్షిణ శాసనసభ్యులు వాసు పల్లి గణేష్ కుమార్ ను పరవాడ మండల వైకాపా సీనియర్ నాయకులు,మాజీ జెడ్పీటీసి సభ్యులు బొద్దపు రమణమ్మ వెంకటరమణ సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ బేటీలో ప్రదానంగా విశాఖలో ఉన్న మత్స్యకార సోదరులకు ఉపాధి మరియు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, అలాగే పరవాడ పరిసర ప్రాంతాలలో ఉన్న మత్స్య కారులకు కూడా ఫార్మా వ్యర్ధాలు సముద్రంలో కలవడం వలన మత్స్య సంపద అంతరించిపోతుందని దీని వలన మత్స్యకారులకు ఉపాధి కల్పించి అండగా ఉండాలని ఎమ్మెల్యేని కోరినట్టు వీటన్నింటికి వాసుపల్లి గణేష్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు వెంకటరమణ వెల్లడించారు.

## ఆదివాసీ చట్టాలపై అవగాహన ఉండాలి

### అల్లూరి యువ గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం



ఆదివాసీ దినోత్సవం చేస్తున్న దృశ్యం

కొయ్యూరు : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సోమవారం కొయ్యూరు మండలం గదబపాలెం పంచాయతీ మల్లవరం గ్రామంలో అల్లూరి యువ గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంఘం అధ్యక్షులు టి.మల్లేష్, ప్రధాన కార్య దర్శి పి.సన్యాసిరావు మాట్లాడుతూ ఆదివాసీలందరూ ఆదివాసీల చట్టాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిఒ నెంబరు 3ని కంటిన్యూ చేసే విధంగా గిరిజనులంతా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.నూకరాజు, ట్రెజరర్ పి.చిట్టయ్య, సేవా సంఘం సభ్యులు కె.సన్నీ, టి.యువరాజు, యు.లక్ష్మణ్, కె.చిరంజీవి, ఎన్.పవన్, కె.ప్రభు కుమార్, జె.రాజుబాబు, కె.పోల్లయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మింది గ్రామ శివారులో కుళ్ళిన గుర్తు తెలియని మృతదేహం



గాజువాక : పోలీస్ స్టేషన్ పరిధిలో మింది గ్రామ శివారులో సుమారుగా 40-50 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక మృతదేహం లభ్యమైంది. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శవము పూర్తిగా గా కుళ్లిపోయి ఎముకలు కనిపిస్తున్నాయని. శవము పూర్తిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉందని, శవాన్ని పరిశీలించగా కళ్ళ జోడు కలిగి ఉన్నాడని,మగ శవమని,సుమారుగా 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య ఉండవచ్చునని, శవం పక్కనే ఒక జత చెప్పులు ఉన్నయని, నడుముకి బ్రౌన్ కలర్ బెల్ట్ ఉన్నయని పోలీసులు తెలిపారు. చెప్పులు, కళ్ళజోడు, బ్రౌన్ కలర్ బెల్ట్, వేసుకున్న షర్ట్ ను బట్టి ఎవరైనా గుర్తు పట్టినా వివరాలు తెలిసిన గాజువాక పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలని, ఆనవాళ్లు గుర్తుపట్టిన ఎడల క్రింది నెంబర్లకు 9440796014 కి కాల్ చేయవలసిందిగా గాజువాక సిఐ కోరారు.

## కోడి పందాలపై దాడులు



మాకవరపాలెం : మాకవరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు నిర్వహణ పై పక్కా సమాచారంతో రామారాయుడు పాలెం గ్రామ శివారు వద్ద కోడిపందెల స్థావరాలపై మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు దాడి చేశారు. ఈ దాడుల్లో నలుగుర్ని అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి రూ.550 నగదు, రెండు కోడిపుంజులను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## పరవాడలో జగనన్న స్వచ్ఛ సంకల్పం ర్యాలీ



పరవాడ : మండలకేంద్రమైన పరవాడలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు అనంతరం రాలి నిర్వహించడమైనది. పరవాడ ఎంపిడిఒ హేమ సుందర్ రావు, ఎపిఒ సాయిరమేష్, పెద ముషిడి వాడ పంచాయితీ కార్యదర్శి యస్ ప్రసన్న కుమార్, కలపాక కార్యదర్శి యమ్ సుభాష్, పరవాడ కార్యదర్శి అచ్యుతరావు, చీపురుపల్లి కార్యదర్శి మురళీదర్ పట్నాయక్ ,రావాడ కార్య దర్శి లక్ష్మణ్ రావు, నాయుడు పాలెం కార్యదర్శి రమేష్, వెన్నలపాలెం కార్యదర్శి మల్లిఖార్జున రావు, గొర్లీ వానిపాలెం కార్యదర్శి త్రినాధ్, తాణాం కార్యదర్శి వరలక్ష్మి, ఎఎన్ఎమ్ లు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్స్ మహేష్ బాబు 46వ పుట్టిన రోజు సందర్భంగా

### మాన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ



విశాఖపట్నం : తెలుగు సినీ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు పొంది తెలుగు సినిమా హీరో గా ప్రజాదరణ సాధించి సూపర్ స్టార్ గా ప్రఖ్యాత పొందిన ఘట్టమనేని కృష్ణ (పూర్తి పేరు ఘట్టమనేని శివరామకృష్ణ మూర్తి) కుమారుడు ప్రిన్స్ మహేష్ బాబు 46వ పుట్టిన రోజు సందర్భంగా విశాఖ అర్బన్ జిల్లా ప్రెసిడెంట్ బి.సీహెచ్. అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ మాన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు జగదాంబ థియేటర్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన లివిశాఖ జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్లి కేక్ కట్ చేసి నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు సినీ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని 24 సినిమాల్లోనే 08నంది అవార్డులు పొందిన ఏకైక నటుడు ప్రిన్స్ మహేష్ బాబు అని కొనియాడారు. ప్రతీ సంవత్సరానికి కనీసం రెండు సినిమాలు అయినా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు ఆంధ్ర రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ జాన్ వెస్లీ, జగదాంబ థియేటర్ ప్రొపరైటర్ జగదీష్, లీజ్ ఓనర్ సురేష్, విశాఖ అర్బన్ జిల్లా ప్రెసిడెంట్ బి.సీహెచ్. అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ మాన్యాల శ్రీనివాస్, వైస్సార్సీపీ 29వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, లాండా రమణ, కనకల ఈశ్వర్, సురేష్, అరుగుల రాజు, తేజ, అసోసియేషన్ సభ్యులు షేక్ మదీనా, చిన్న, జోరీ గాల గణేష్, బొండల శ్రీను, రాంబాబు, అభి మానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవ్ ఇండియా - సేవ్ కిసాన్




అచ్యుతాపురం : రైతు వ్యతిరేక 3 చట్టాలు , కార్మిక వ్యతిరేక 4 లెబర్ కోడ్స్, విద్యుత్ ప్రవేటీకరణ చట్టం 2020 రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యలయం వద్ద ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో సేవ్ ఇండియా - సేవ్ కిసాన్ అంటూ ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి కర్రి అప్పారావు, కౌలు రైతు సంఘం కార్యదర్శి రామ సదాశివరావు, సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు, వ్యవసాయ కార్మికులు, ఆశ, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఖ్ర్ల్ల్ఎనఊటన్జ్యుఊటఊ్ట్ల ల్ఈ బోటి

### సర్పంచుల శిక్షణ లో డివిజన్ పంచాయతీ అధికారిణి ఆర్ శిరీష రాణి



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) ం స్టార్ఫోమ్స్ సోమవారం శనర్సీపట్నం డివిజనల్ పంచాయత్ అధికారిణి ఆర్ శిరీషారాణి ఆధ్వర్యంలో చోడవరం, బుచ్చయ్యపేట, మండలాల గ్రామపంచాయతీ సర్పంచులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం లో మొదటి రోజు ఈ క్రింది అంశాలపై మాస్టర్ ట్రైనీలు గ్రామపంచాయతీ సర్పంచులకు అవగాహన కల్పించడం జరిగింది.

1. శానిటేషన్, సాలిడ్ , లిక్విడ్ వేస్ట్ మ్యానేజ్మెంట్
2. గ్రామపంచాయతీ ఆదాయం - వ్యయాలు
3. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం
4. పీసా చట్టం -1996
5. సిటిజన్ సర్వీసెస్ మొదలగు విషయాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆర్. శిరీషా రాణి, డివిజనల్ పంచాయత్ అధికారిణి, నర్సీపట్నం డివిజన్.

## రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ నిరసన



కొయ్యూరు : మోడి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ సేవ్ ఇండియా కార్యక్రమం సోమవారం కొయ్యూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. రైతు, కార్మిక, ఉద్యోగ, సాధారణ ప్రజలకు వ్యతిరేకంగా ప్రజల ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తూ హక్కులను కాలరాస్తున్నూ మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఆశలు, మిడ్డేమిల్ కార్మికులు సావిత్రి, ఎస్.కాంతం, డి.అచ్చిమ్మ, వై.అప్పలనాయుడు, ఆర్.వెంకమ్మ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## కోవిడ్ నియంత్రణలో కేరళ ఆదర్శం

జన సాంద్రత ఎక్కువగా వున్నా, వైరస్ వ్యాప్తి చెందడానికి అవకాశాలు ఎక్కువగా వున్నా కేరళ ఈ మహమ్మారిని సమర్ధవంతంగా కట్టడి చేయగలిగింది. మొదటి, రెండో వేవ్‌ల్లోనూ పరిస్థితిని అదుపు దాటిపోకుండా చూసింది. వృద్ధులు ఎక్కువగా వున్నందువల్ల వారికి కోవిడ్ ముప్పు ఎక్కువగా వుంటుంది. అయినప్పటికీ ప్రభుత్వం వేలాది మందిని కాపాడగలిగింది. ప్రవాసులు ఎక్కువగా వుండడం వల్ల విదేశాల నుండి వివిధ వైరస్ వేరియంట్లు దిగుమతి కావడానికి ఎక్కువ అవకాశాలు వుంటాయి. కానీ నిరంతర అప్రమత్తత వల్ల కేరళ ఆ సవాళ్ళన్నింటినీ సమర్ధవంతంగా ఎదుర్కొనగలిగింది.

గత కొద్ది వారాలుగా కేరళ నిరంతరంగా వార్తల్లో నిలుస్తోంది. కొత్తగా కరోనా కేసులు బాగా పెరుగుతున్నాయి. దేశవ్యాప్త కేసుల్లో దాదాపు సగం ఇక్కడే నమోదవుతున్నాయి. అన్ని రాష్ట్రాల్లోకెల్లా కేరళ ఈ మహమ్మారిని అత్యంత సమర్ధవంతమైన రీతిలో ఎదుర్కొనగలిగిందన్నది వాస్తవం. అయితే, ప్రస్తుత సమస్య లేదా పరిస్థితులు దాని పర్యవసానంగానే వున్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించింది. ఇక్కడి వాస్తవాలను ఆ బృందం అర్ధం చేసుకుందని ఆశిద్దాం. ఈ సమస్యకు కీలక పరిష్కారమైన వ్యాక్సిన్ డోసులను అందచేసి సహాయపడుతుందని భావిద్దాం.

కరోనా మహమ్మారిని ఎదుర్కొనడంలో ఇతర రాష్ట్రాల కన్నా కేరళ విజయవంతమైన రీతిలో వ్యవహరించిందని రుజువు చేయడానికి ఐదు అంశాలు వున్నాయి. కోవిడ్ మరణాలు తక్కువగా నమోదు కావడంలో గల అవకతవకలను మీడియా గుర్తించింది. శ్మశానవాటికల్లో కోవిడ్ జాగ్రత్తలు తీసుకుని పెద్ద సంఖ్యలో మృత దేహాలకు అంతిమ సంస్కారాలు చేసిన దృశ్యాలు నమోదయ్యాయి. ఉత్తర భారతంలో గంగా నదిలో రోజూ వందలాది మృతదేహాలు కొట్టుకు పోవడాన్ని మొత్తం ప్రపంచమంతా చూసింది. దీనికి భిన్నంగా, కేరళలో ఇలా నమోదు కాని కోవిడ్ మరణాల సంఖ్య ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువగా వుందనేది వాస్తవం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, చాలా రాష్ట్రాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు చూపించిన కోవిడ్ మరణాల లెక్కల్లో చాలా అవకతవకలు, లోపాలు, లొసుగులు వున్నాయి. వీటిల్లో కొన్ని ఆరోగ్య నిర్వహణా వ్యవస్థలోని లోపాల వల్ల జరిగినవైతే మరికొన్ని పరువు దక్కించుకునే ప్రయత్నాల్లో భాగంగా చేసినవి కావడం గమనార్హం. కోవిడ్ మహమ్మారి తలెత్తినప్పటి నుండి ఇప్పటివరకు భారత్‌లో కేవలం నాలుగు లక్షల మందే మరణించారని భారత ప్రభుత్వం చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా నమోదైన కేసులు, మరణాల నిష్పత్తి పరంగా చూసినట్లైతే భారత్ లోనే ఈ నిష్పత్తి చాలా తక్కువగా వుందని చెప్పుకుంటోంది. కానీ ఈ మరణాల సంఖ్య దాదాపు పది రెట్లు వుండవచ్చని అంటే 30 నుండి 40 లక్షల వరకు వుండవచ్చని స్వతంత్ర దర్యాప్తులు పేర్కొంటున్నాయి. పరీక్షలు చేసి పాజిటివ్ వచ్చిన తర్వాత కోలుకోవడమో లేదా మరణించడమో వరకు అన్నీ డాక్యుమెంట్ల పరంగా నమోదై వుంటే ఆ డేటా వాస్తవికంగానే వుంటుంది. అవేవీ జరగనపుడు వున్న సమాచారం కూడా సమగ్రమని చెప్పలేం. సివిల్ రిజిస్ట్రీ డేటా ఈ తీరు లోనే వుంది.

డాక్యుమెంట్ చేయబడిన కోవిడ్ మరణాలు, సివిల్ రిజిస్ట్రేషన్‌లో సర్టిఫై చేయబడిన అధిక మరణాల మధ్య వ్యత్యాసం చాలా తక్కువగా వున్నందున రాష్ట్రంలో మరణాలు, కేసుల గణన సంపూర్ణంగా వున్నట్లవుతుంది. కేరళలో ఈ వ్యత్యాసం చాలా తక్కువగా వుందంటే అధిక సంఖ్యలో కేసులను, మరణాలను నమోదు చేశారన్నది స్పష్టమవుతోంది. ఇది ఇక్కడ కీలకాంశం.

ఇక రెండవది, కేరళ చాలా అప్రమత్తంగా వ్యవహరించడం. పైగా కాంటాక్ట్ ట్రేసింగ్ నైపుణ్యాలను కూడా అద్భుతంగా ప్రదర్శించిన ఫలితంగా, భారత్ లోకి ప్రవేశించిన మూడు వైరస్ రకాలను వెంటనే కనుగొనగలిగింది. సెకండరీ ట్రాన్స్‌మిషన్ (సెకండరీ సంక్రమణ)ను నివారించగలిగింది. గతేడాది మే 3వ తేదీన 60.46 లక్షల ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయని మొట్టమొదటి ఐసిఎంఆర్ సీరో సర్వే అంచనా వేసింది. అంటే చాలా ఇతర రాష్ట్రాలు ఆ ఏడాది మార్చిలో దేశంలోకి దిగుమతైన ఇన్ఫెక్షన్లను గుర్తించడంలో విఫలమయ్యాయని స్పష్టంగా అర్ధమవుతోంది. అందువల్లే తొలి రెండు మాసాల్లోనే ఇంత పెద్ద సంఖ్యలో కేసులు పెరిగాయన్నది వాస్తవం.

మూడవది, దేశంలోనే అత్యంత అధికంగా కేరళలో పరీక్షలు నిర్వహించారు. ప్రతి లక్ష మందికి 78 వేల మందికి పరీక్షలు చేశారు. ఈ విషయంలో జాతీయ సగటు 33 వేలుగానే వుంది (రాష్ట్రాల్లో అయితే 30 వేల నుండి 60 వేల మధ్య వరకు వుంది). అధికంగా పరీక్షలు నిర్వహించడమంటే మరిన్ని ఇన్ఫెక్షన్లు కనుగొనడమే.

# 46వవార్డులో పర్యటించిన కె .కె.రాజు



తాటిచెట్ల పాలెం : గ్రేటర్ విశాఖ 46 వార్డు తాటిచెట్లపాలెం లక్ష్మి నారాయణపురం-1 లో రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పర్యటించారు.

ఈసందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వాసుదేవ నగర్ గెడ్డను అనుకోని ఉన్న ప్రాంతంలో గతంలో దివంగత ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సుమారు 36మందికి ఇళ్లు నిర్మించి ఇవ్వడంకోసం శంకుస్థాపన చేయడం జరిగిందని కొంతమంది వ్యక్తులు సమస్యలు సృష్టించడం వలన ఇళ్ల నిర్మాణం ఆగడం జరిగిందని ఈ స్థలంలో అనధికారికంగా స్క్రాప్,డంపింగ్ యార్డ్ కింద వాడటం జరిగిందని వాటిని వెంటనే కాలి చేయించి స్థలాన్ని ఖాళీగా ఉంచి కోర్టు సమస్యలు పరిష్కరించి ఎవరయితే అర్హులు ఉన్నారో వారికి ఇళ్ళు నిర్మించి ఇస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలోజోన్-5 కమిషనర్ మల్లయ్య నాయుడు,గృహ నిర్మాణ శాఖ అధికారులు,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో పేదలకు కేటాయించిన ఇళ్లలో అవకతవకలు జరిగాయి

*- 45వవార్డు సంతోషిమాత కోలనిలో పర్యటించిన కె.కె రాజు*



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు సంతోషిమాత కాలనీలో నెడ్ క్యాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ఇళ్లు ఇస్తామని మభ్యపెట్టారని పేదప్రజలకు ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని అన్నారు. కొన్ని కేటాయింపుల్లో క్లారిటీ లేకుండా ఎవరయితే లబ్ధిదారులున్నారో వారిని అయోమయానికి గురిచేసేవిదంగా కొన్ని కోలనీలు అప్పట్లో ఇవ్వటం జరిగిందని అన్నారు.

ఈ సంతోషిమాత కోలనిలో సుమారు 78ఇళ్లు నిర్మాణం పూర్తయి అందులో ఉండటం జరిగింది కానీ వారికి అధికారికంగా ఎలాంటి పట్టాలు ఇవ్వలేదు దానివల్ల రెవెన్యూ,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వాళ్ళు గాని అధికారికంగా సహకరించడం కోసం సమస్యగా ఉందని అన్నారు.

ఎవరయితే అర్హులు ఉన్నారో వారికి తప్పకుండా న్యాయం చేసి విదంగా ఈ సమస్యను పరిష్కరించి పట్టాలు ఇవ్వటం జరుగుతుందని అన్నారు.

2004 నుండి 2009 మధ్యలో ఈ ప్రాంతంలో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి ఇళ్లు అన్ని నిర్మించడం జరిగిందని మళ్ళీ ఇంత కాలానికి 10సంవత్సరాలు తరువాత నేడు వారి కుమారుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్క పేదవారికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సతీష్,జోన్-5 కమిషనర్ మల్లయ్య నాయుడు,జీవీఎంసీ జోన్-5 అధికారులు,గృహనిర్మాణ శాఖ అధికారులు,రెవెన్యూ శాఖ అధికారులు,45వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### మానవ జీవితం

బహు అమూల్యం మానవ జీవితం
రెప్పపాటు జీవితం నీటిబుడగ సమానం
గడిచే ప్రతిరోజు మృత్యువుకు చేరువ
మన సత్కర్మలు, ధర్మాచరణే
పై జీవితానికి పునాది
మానవ సేవతో తరిస్తూ
మంచిని పెంచుతూ, సంపదలు పంచుతూ
నలుగురితో ఒక్కరిగా కలిసి మెలిసి జీవిస్తూ
శాశ్వతానందాన్ని అనుభవిస్తూ
జీవితానికి సార్ధకత
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : శ్రావణ; విదియ రా.6.17; మఖ ఉ.10.59; వ.రా.6.56 ల 8.31.

మంగళవారం 10-08-2021

**మేషం** : శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్రం ధనం బాగా ఖర్చు చేశారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

**వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవటానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు.

**మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది.

**కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగా దాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం.

**సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి.

**కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పుటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభమవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది.

**తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పుదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది.

**ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకుతనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

**మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవుతారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది.

**కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం** :దైవ పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన పనులు మీరే చేసుకోవడం మంచిది. రాజకీయాల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమనించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

# గిరిపుత్రులకు ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేశాం

**- విద్యా, వైద్యం మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేసాం - పోరాటాలు లేకుండానే సమస్యలన్నీ పరిష్కరిస్తున్నాం**

**- ఉప ముఖ్యమంత్రి గిరిజన శాఖా మాత్యులు పాముల పుష్ప శ్రీవాణి**



పార్వతీపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గిరిజనులకు ఎన్నికల సమయంలో మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన శాఖా మాత్యులు పాముల పుష్ప శ్రీవాణి పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు, రహదారులకు పెద్ద పీట వేశామని చెప్పారు. గతంలో లాగా ఏ సమస్య పరిష్కారానికి కూడా పోరాటాలు చేయనవసరం లేకుండానే సీఎం అన్ని సమస్యలను పరిష్కరిస్తూ తాను గిరిజన పక్షపాతి అని నిరూపించు కుంటున్నారని కితాబిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సోమవారం పార్వతీపురం ఐ.టి.డి.ఎ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గిరిజన సంఘాల నాయకులు సంప్రదాయబద్దంగా ముఖ్య ఆతిధికి స్వాగతం పలికారు, అనంతరం ఐ.టి.డి.ఎ కార్యాలయ ఆవరణలో నున్న ఆడవితల్లి విగ్రహానికి ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి, ఎం.ఎల్.సి రఘు వర్మ, పార్వతీపురం శాసన సభ్యులు ఆలజంగి జోగారావు, సాలూరు శాసన సభ్యులు పీడిక రాజన్న దొర, సబ్ కలెక్టర్ భావన, ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి ఆర్.కూర్మనాథ్, పూలమాలవేసారు.ఈ కార్యక్రమానికి పార్వతీపురం శాసన సభ్యులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ ముందుగా గిరిజనులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిపుత్రుల సంక్షేమనికే వచ్చిందన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా గిరిజానాభివృదికి రైతు భరోసా, పెన్షన్ కానుక, వాహన మిత్ర, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన తదితర పథకాలకు అందజేయడం జరుగుతుంది అన్నారు.

గిరిజన ప్రాంతాలలో చాలామంది ఆర్థిక పరిస్తితి బాగులేక విద్యకు దూరం అవుతున్నారని రూ.15000 అమ్మఒడి సహాయం ఆందజేయడం ద్వారా గిరిజన ప్రాంతాలలో పిల్లలకు చదువుకునే ఆవకాసం కలిగిందన్నారు. రూ.500 కోట్ల రూపాయలతో గిరిజన ప్రాంతాల్లో వైద్య కళాశాల. కురుపాం నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాల, సాలూరు నియోజకవర్గం లో సెంట్రల్ యూనివర్సిటీ మంజూరు చేసి గిరిజన ప్రాంతానికి అభివృద్ధి చేస్తున్నారన్నారు. గిరిజన మహిళ నైన తనకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారని, ముఖ్యమంత్రి ప్రతీ నిర్ణయం గిరిజనుల అభివృద్ధి కోసమే తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ ఒక్క గిరిజన రైతు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టా కోసం, సంక్షేమ పథకాలు కోసం ఎవ్వరూ రోడ్డు ఎక్కి పోరాటం చేయకుండా వారికి కావలసిన సంక్షేమ పథకాలు అందిస్తూ రెండు లక్షల పై చిలుకు ఆర్. ఓ.ఎఫ్ ఆర్ పట్టాలు అందించడమే కాకుండా వారికి రైతు భరోసా అందించే ఘనత మన ముఖ్య మంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. అంతే కాకుండా 40 వేల ఎకరాల డి.కే.టి పట్టాలు కూడా లబ్ధిదారులకు అందజేశారు అన్నారు. అలాగే గిరిజన ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, పిల్లలకు రాష్ట్రంలో 77 గిరిజన మండలాల్లో వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ ప్లస్ పథకం ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం జరుగుతుంది అన్నారు. దేశంలోనే 5 అవార్డులు జి.సి.సి. కైవసం చేసుకుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. నా మొదటి పోస్టింగ్ గిరిజన ప్రాంతమైన పాల్వంచ, నాకు గిరిజన సంప్రదాయం, సంస్కృతి చాలా ఇష్టం అన్నారు, గిరిజన ప్రాంతం అభివృధి చెందాలి అంటే ప్రధానంగా రోడ్స్ అవసరము అన్నారు. అలాగే గిరిజనుల వెనుకు బాటుతనం పోవాలి అంటే విద్య ప్రధానము అన్నారు, అందరూ తమ పిల్లలను స్కూల్ కి పంపించాలి అన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి రఘు వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న గిరిజనుల అభివృద్ధి కి ఆహార్నిషలు కృషి చేస్తున్నారన్నారు. సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం పథకాలు లబ్ధి దారునికి నేరుగా అందించేందుకు వొలేం ట్రీ వ్యవస్థ ఏర్పాటు చేసి పేదవాడికి ఉపయోగ పడేలా సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారన్నారు.

ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి ఆర్ కూర్మనాథ్ మాట్లాడుతూ ముందుగా ఆదివాసీ దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 8 మండలాల ఉన్న గిరిజన లబ్ధిదారులకు 55 వేల పోడుపట్టాలు 40వేల ఎకరలు అందించడం జరిగిందని ఇంకను 4వేల ఎకరాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుతుంది అన్నారు. కొటియా గ్రామాలలో గిరిజన రైతులకు పట్టాలు అందించామన్నారు. పోడుపట్టాలు అందించడమే కాదు వారికి రైతు భరోసా అందించడం జరిగిందన్నారు. అంతే కాకుండా 10వేల ఎకరాలలో ఉద్యాన పంటల అభివృధి, గిరిజన రైతులు ఆర్థికంగా అభివృధి చెందాలనే లక్ష్యంతో జీడి మామిడి మొక్కలు అందించడం జరిగింది అన్నారు. రోడ్డు కనెక్టివిటీ లేని 173 గ్రామాలను గుర్తించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రోడ్డు నిర్మాణ పనులకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుంది అన్నారు. గిరిజన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు, గిరిజన యువతీ, యువకులకు ఉపాధి హామీ కల్పిస్తామన్నారు. పార్వతీపురం సబ్ కలెక్టర్ భావన కార్యక్రమానికి హాజరైన అందరికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నాకు గిరిజన ప్రాంతంలో పోస్టింగ్ దొరకడం ఆనందంగా ఉంది. గిరిజన ప్రాంతాలు, గిరిజనులు అభివృధి చెందుతున్నారని ఇంకా అభివృధి చెందాలని అభివృద్ధిలో భాగస్వామ్యమై అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను అన్నారు.

కార్యక్రమంలో కరోనా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు నిమిత్తం గోడప్రతి, కరపత్రాలు విడుదల చేశారు.

## జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంపై అవగాహన ర్యాలీ




కొయ్యూరు : జగనన్న స్వేచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొయ్యూరు ఎంపిడిఒ మేరీరోజ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్వచ్ఛ సంకల్పంపై కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకోసం అంగన్వాడీ కార్యకర్తలు గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం సిబ్బంది ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలన్నారు. పారిశుద్యం పరిశుభ్రతపై వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దినప్పుడే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఒ మురళీకృష్ణ, ఈఒపిఆర్డి రామగోవింద్, కార్యదర్శులు శ్రీధర్, కె.శ్రీనివాసరావు, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గొలుగొండలో ర్యాలీ




గొలుగొండ : కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా నల్లచట్టాలను, ప్రభుత్వ సంస్థలును ప్రైవేటీకరణ చేయడం విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. సోమవారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, ఐద్వా నాయకులు ఎల్.గౌరీ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచారనీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆయిల్ ధరలు విపరీతంగా పెరగడం వలన కరోనా కాలంలో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ, స్టీల్ ప్లాంట్, బ్యాంకులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే ఇలా అన్నీ కూడా ఆధాని,అంబానీలకు ప్రజలను మోసం చేస్తూ ఏడు సంవత్సరాల పాలనలో ఈ దేశ సంపదను దోచి పెడుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం ఈ దేశ ప్రజల మీద జాలి దయ ఉంటే వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు మేకా సత్యనారాయణ, సాపిరెడ్డి నారాయణమూర్తి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్.వి.రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ, జెడ్పిటిసి అభ్యర్థి ఎన్.చిరంజీవి, భూషనం, జి.మదుమోహన్, ఎం.శ్రీరామ్మూర్తి, వామపక్ష ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర గ్రామాలే స్వచ్ఛ సంకల్పం ఉద్దేశ్యం
## గొలుగొండ ఎంపిడిఒ డేవిడ్‌రాజు




గొలుగొండ : పరిశుభ్ర గ్రామాలే స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ఉద్దేశ్యమని గొలుగొండ ఎంపిడిఒ డేవిడ్‌రాజు అన్నారు. సోమవారం స్వచ్ఛ సంకల్పంపై మండల పరిషత్ కార్యాల యంలో కార్యదర్సులు, అరోగ్య, అశా, అంగనవాడీ, గ్రామ వాలంటీర్లుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాలన్ని పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ గోవిందరావు, కార్యదర్శి రఘురామ్ సిబ్బంది పాల్గన్నారు.

## ఆర్ఎంపి వైద్యుడిని పరామర్శించిన మేమున్నాం టీమ్




కొయ్యూరు : అనారో గ్యంతో కాకినాడ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న కొయ్యూరు ఆర్ఎంపి వైద్యుడు బండారు నాగేంద్ర, మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి .ప్రసాద్, మేమున్నాం టీమ్ సభ్యులతో కలిసి పరామ ర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వైద్య వివరాలను వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సహాయం అందజేయాలని కోరారు. కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి రూ.30వేలను టీమ్ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, జలుమూరి గిరి బాబు, సురబోయిన శ్రావణ్‌కుమార్‌లు అందజేశారు.

## బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షులు తోటను కలిసిన

### వైసిపి నాయకులు తోట వెంకటేష్



అచ్యుతాపురం : రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం నూతన అధ్యక్షులు తోట మనోహరంను మడుతూరు వైసిపి నాయకులు తోట వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మండలంలో నునపర్తిలో శ్రీరామ్ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ క్రీడా ప్రాంగణాన్ని తోట మనోహరం సందర్శించారు.

## అక్రమ మద్యం స్వాధీనం - ఇద్దరు అరెస్టు



అచ్యుతాపురం : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని , అక్రమంగా మద్యం తరలిస్తున్న మరొక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ ఐ ఉపేంద్ర తెలిపారు . సోమవారం మండలంలో హరిపాలెం గ్రామనికి చెందిన ఆళ్ల రమణబాబు అక్రమ మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేసి 9 మద్యం బాటిల్ లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మునగపాక మండలం నాగవరం గ్రామానికి చెందిన పల్లిపిని నాయుడు అక్రమ మద్యం తరలిస్తుండగా అరెస్టు చేసి 8 మద్యం బాటిల్ లు స్వాధీనం చేసుకున్నామన్నారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 14 వరకు ఏపిఐసెట్ దరఖాస్తు గడువు

### కన్వీనర్ ఆచార్య జి.శశిభూషణ రావు

ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్ర వ్యాప్తంగా ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపిఐసెట్ 2021 దరఖాస్తు గడువు ఈనెల 14వ తేదీతో ముగియనుందని కన్వీనర్ ఆచార్య జి.శశిభూషణ రావు తెలిపారు. జనరల్ విభాగంలో రూ 650, బీసీలు రూ 600, ఎస్సీ, ఎస్టీ విభాగాల వారు రూ 550 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ విధానంలో చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్షలను సెప్టెంబరు 17,18 తేదీలలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. అపరాధ రుసుముతో సెప్టెంబరు 13వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. పూర్తి సమాచారం కోసం ఏపిఐసెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## రైతు కార్మిక వ్యతిరేక విధానాలని విడనాడాలని కోరుతూ కార్మికుల నిరసన ప్రదర్శన




భీమునిపట్నం : నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలు విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని కోరుతూ రైతు కార్మిక వ్యతిరేక విధానాలని విడనాడాలని కోరుతూ కార్మికుల కి వ్యతిరేకంగా ఉన్న నాలుగు కార్మిక చట్టాలని వెంటనే రద్దు చేయాలని కాంట్రాక్టు కార్మికుల అవుట్ సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని తదితర సమస్యలపై సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వ హించారు.

ఈ నిరసన ప్రదర్శన భీమిలి ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి గంట స్తంభం మెయిన్ రోడ్డు మీదుగా తాసిల్దార్ కార్యాలయం కు చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను చెత్త పన్ను సామాన్య మధ్యతరగతి కుటుంబాల పై పెను భారాలు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని వెంటనే చెత్త పన్ను ఆస్తిపన్ను పై ఇచ్చిన జీవోలు వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయాలని చూస్తోందని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కి ఈ సమస్యలపై మెమోరాండం

అందజేసారు.ఈ ర్యాలీ లో సి ఐ టి యు మండల ఉపాధ్యక్షులు రవ్వ నర్సింగరావు సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ అప్పలనాయుడు సి ఐ టి యు మండల సెక్రెటరీ నేలతి రాము, కెవిపిఎస్ భాగం లక్ష్మి , డి వై ఎఫ్ ఐ ఎస్ వర్మ సోమ్ వెంకట్ , జి అప్పలస్వామి ,జి సురేష్ ,ముక్కు శ్రీను , పారిశుద్ధ్య కార్మికులు, ఆటో కార్మికులు, ముఠా కార్మికులు ,ఇతర రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల15 న అనందయ్య కరోనా నివారణ మందు పంపిణీ

భీమునిపట్నం : ఈనెల15 న స్నిగ్ధశ్రీ జయంతి సందర్భంగా ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అనందయ్య కరోనా నివారణ మందు ఐదు వేల మందికి ఉచితంగా అంద జేస్తామని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి అన్నారు. స్థానిక చిన్న బజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ లో ఆయన మాట్లాడుతూ ఈ నెల15 అనగా తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆనందయ్య కరోనా నివారణ మందు ఐదు వేల మందికి ఉచితంగా అంద జేస్తామని తెలిపారు.కరోనా మహమ్మారి మూడవ వే ప్రపంచం పై విరుచు కొని పడుతుంది అని డబ్ల్యు హెచ్ ఓ తెలియ జేస్తున్నాదని. అందువల్ల కరోనా నివారణ మందుని. పంపిణీ చేస్తున్నా మని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పీపుల్ పవర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

భీమునిపట్నం : పీపుల్ పవర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం గంట స్తంభం దగ్గర నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని భీమిలి సి హెచ్ సి సూపరిండేంట్ డాక్టర్ దిద్దే సిద్ధార్థ కుమార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 80 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వి రమణ , ఎస్ ఐ పి. రాంబాబు, మైలపల్లి షణ్ముఖరావు , గంటా

నూకరాజు స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్

కలిగొట్ల శ్రీరామ్ పీపుల్ పవర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ సత్యదేవుని జయంతి వేడుకలు

ఘనంగా శ్రీ సత్యదేవుని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి 131వ ఆవిర్భావ( జయంతి) మహోత్సవములు వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు కోట శ్రీనివాస్,ఇంద్రగంటి నరసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి జయంతి మహోత్సవాల్లో భాగంగా శ్రీ స్వామి,అమ్మవార్లను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి వేదపండితుల మంత్రోచ్చరణ, మంగళ,వాయిద్యాల నడుమ అర్చకులు శ్రీ స్వామి, అమ్మవార్లను అనివేటి మండపం లో ఉన్న సింహాసనంపై ఆశీనులు గావించి అనంతరం ఉదయం 8:30 నిమిషములకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం,జపములు, చండీహోమం,సూర్య నమస్కారములు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రుత్విక్ లకు ఆలయ ఏఈవో కృష్ణారావు దీక్ష వస్త్రధారణ గావించారు.అనంతరం దేవస్థానం చైర్మన్ ఐ.వి. రోహిత్ గోమాతకు గోవు పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ ఆవిర్భావ మహోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీపాల అలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర. త్రినాథరావు,చైర్మన్ ఐ.వి.రోహిత్,ఆలయ ఏఈవో దామెర కృష్ణారావు,పిఆర్వో కొండలరావు,ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్,వేద పండితులు,పురోహితులు,అర్చకులు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ ఆదివాసి జెండా ఎగరవేసిన ఆదివాసి జెఏసి




పాడేరు : పాడేరులో అధికారికంగా జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడకలను బహిష్కరిస్తూ నల్ల బ్యాడ్జీలతో పాడేరు గిరిజన ఉద్యోగుల భవనములో ఆదివాసీ జెండా ఎగురవేసి అనంతరం నినాదాలతో ర్యాలీగా పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆదివాసి జెండాను ఎగుర వేస్తూ అనంతరం పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీగా నినాదాలతో వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసి నాయకులు మాట్లాడుతూ:షెడ్యూల్డ్ ఏరియా ఆదివాసీలకు వంద శాతం ఉద్యోగాలు కల్పించే జీవోనెంబర్3 ని చట్టబద్ధత కల్పించడం, 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం అమలు కోసం అంతేకాకుండా జియనెంబర్3 నీ రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పై రివ్యూ పిటిషన్ వేసి ఆదివాసులకు అండగా ఉంటమన్న రాష్ట్ర ప్రభుత్వం జీవోను కొనసాగించలేమని మెమోను జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన మెమో వలన 2008 డీఎస్సీలో అర్హత సాధించిన 12 మంది ఎస్టీ అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వకుండా నిలిపివేశారు. 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తూ ఆదివాసేతరుల అక్రమ వలసలు, అక్రమ నిర్మాణాలు, జాతీయ రహదారి నిర్మాణంలో ఆదివాసులు కోల్పోతున్న భూముల విషయమై గత ఏడాదిన్నర కాలంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన ఫిర్యాదులపై కనీసం స్పందించని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రపంచ ఆదివాసి దినోత్సవం పేరిటా ప్రజాధనంతో సంబరాలు జరుపుకోవడం దుర్మార్గమైన చర్య. రామారావు దొర, సోనాయి గంగరాజు, నాగభూషణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట

# బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



పాడేరు : ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు వేంటనే విడుదల చేయా లంటూ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసననిరసన కార్య క్రమం పాడేరు లో ఎస్సీ మోర్చా జోనల్ కోనసీమ జోనల్ ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక ఆధ్వ ర్యంలో సోమవారం పాడేరు లో జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మతం శాంతకుమారి, ఆరకు జిల్లా బిజెపి అధ్యక్షులు పాంగి రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణా రావు,గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్లా రామకృష్ణ, డా రాఘవేంద్రరావు, యువ మోర్చా నాయకులు మినుముల గోపాల పాత్రుడు,నందోలి ఉమామహేశ్ ,పాడేరు బీజేపీ మండల అధ్యక్షుడు రవిచంద్ర, ఆరకు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సత్యవతి, తో పాటు పలువురు దళిత మోర్చా, గిరిజన మోర్చా నాయకులు పాల్గొన్నారు ముందుగా డా.బి.అర్.అంబెడ్కర్ సెంటర్ నుండి ర్యాలీ వెళ్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలపడం జరిగింది అనంతరం సబ్ కలెక్టర్ ఏవో గార్కి వినతిపత్రం ఇవడమైనది ,దళిత మోర్చా బీజేపీ డిమాండ్ లురెండేళ్ల లో జగన్ సర్కార్ దళితలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వ లేదు. ఎన్నికల ముందు హామిలను ఇచ్చి అతర్వాత దళితలను జగనః మోసగించాడు రాష్ట్రంలో దళిత ఎంపీ, మంత్రులు,ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపటం లేదుకేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ఎస్ఎఫ్.డిసి నిధులు కూడా పక్కదారి పట్టించడాన్ని ఖండిస్తున్నాం అని వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సి కార్పొరేషన్ రద్దు చేసిన30 పథకాలను వెంటనే అమలు చేయాలి. రాష్ట్రంలో ఎస్సి ఎస్టీ లకు బ్యాక్ లాగ్ పోస్టుల వెంటనే భర్తీ చేయాలి బ్యాంక్ లింక్ రుణాలను వెంటనే ఇవ్వాలి,ఎస్సి ఎస్టీ లకు ఇన్నోవా లు ,బొల్లోరో జీప్ సబ్సిడీ పై 5000 లక్షల వరకు ఇవ్వాలి,ఎస్సి ఎస్టీలకు వివాహ ప్రోత్సాహకాలు ఇవ్వాలి పెళ్లికానుక గా ఇవ్వాలిప్రతి దళిత కుటుంబాలకు 3 ఎకరాలు భూమి కొనుగోలు పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రాణాలైనా అర్పిస్తాం. ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు విడుదలను సాధించి తీరుతాం దీమా వ్యక్తం చేస్తున్నాము.

## కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయము లో

# అంతర్జాతీయ గిరిజన దినోత్సవం వేడుకలు



విజయనగరం : స్థానిక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయము లో అంతర్జాతీయ అదిమ వాసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన "జాతీయ అంతర్జాల సదస్సు" లో సభాధ్యక్షునిగా గిరిజన విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య. టి.వి. కట్టిమణి గారు మాట్లాడుతూ గిరిజనుల వేష భాషలు, సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం, కళలు, చేతి వృత్తులు మరియు క్రీడలు చాలా ప్రత్యేకమైనవని ముఖ్యంగా గిరిజనుల భాషలను పరిరక్షించవలసిన అవసరం ఎంతైనా వుందని పిలుపినిచ్చారు. అలాగే జనజాతీయులు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు ఇంకా మెరుగుపడవలసి వుందని దీనికి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు అందరు సమిష్టిగా కృషి చేయాలని ఊటంకించారు. అనంతరం మధుర %+.ూ% యూనివర్సిటీ, అంతరించిపోతున్న భాషల విభాగాధిపతి ప్రొఫెసర్. పంచావన్ మహంతి ముఖ్య అతిధి గా మాట్లాడుతూ గిరిజన భాషలు, గిరిజన సంస్కృతి చాలా గొప్పవని అలాగే ప్రత్యేకమైనవని తెలియజేసారు. భారతీయ భాషలు గిరిజన భాషలతో ఏ విధముగా సారుప్యత కలిగివున్నాయని, భాష అభివృద్ధి లో ఇమిడి వున్న వివిధ అంశాలను ఉదహరిస్తూ గిరిజన భాషలను విస్వజనీనం చేయాలని, గిరిజనులకు మాతృభాష ప్రాధమిక స్థాయి నుండే విద్యా బోధన చెయ్యాలని ఉపయోగించాలని తద్వారా వారి భాషబివృద్ధికి జీవనశైలి మెరుగుదలకు ఉపయోగపడాలని ఆశాభావం వ్యక్తం చేసారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం పరిపాలనాధికారి డాక్టర్. ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ ఆధ్వర్యం లో జరిగిన ఈ అంతర్జాలం వెబినార్ లో మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్? మహమూద్ మియాన్, ప్రొ? దిరేష్ కులక్షేత్ర, ప్రొఫెసర్ హెచ్. లజపతిరాయ్, ఎస్. ప్రభాకర్ రావు, డాక్టర్ ఎం.శశిభుషణ్ , బి.జానకిరావు లు పాల్గొనిరి. విశ్వవిద్యాలయము అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అంతర్జాతీయ గిరిజన దినోత్సవంను పురస్కరించుకొని వైస్ ఛాన్సలర్ ప్రొ.కట్టిమణి ని సత్కరించి అభినందనలు తెలిపారు.

# యువతలో జీవన నైపుణ్యాలు పెంపొందించాలి

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఏయూ : యువతలో జీవన నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే విధంగా నేషనల్ స్కాట్స్ అండ్ గైడ్స్ పనిచేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో కళాశాలల అధ్యాపకులకు భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో పాఠశాల స్థాయికే పరిమితమైన స్కాట్స్ నేడు డిగ్రీ, పీజీ స్థాయికి పరిచయం చేయడం మంచి పరిణామమన్నారు. ఇటువంటి కార్యక్రమాలలో భాగం కావడం వలన విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యత అలవడి తద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యపడతాయన్నారు. భవిష్యత్తులో అవసరమయ్యే జీవన నైపుణ్యాలు, వాస్తవిక సామాజిక పరిసరాలపై అవగాహన వీరిలో అభివృద్ధి చెందుతాయన్నారు. పర్యావరణాన్ని ఎ ం, సహజ వనరుల సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవన అలవాట్లు కలిగి ఉండటం, సుస్థిర అభివృద్ధిలో భాగం కావడం, మెక్కలు నాటడం, జీవావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విలువలను పెంపొందిస్తూ వారిని సమాజానికి ఉపయుక్తంగా తీర్చిదిద్దాల్సిన అవసరం అధ్యాపకులపై ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్డిసి సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, నరవ ప్రకాశ రావు, భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ సవాళ్లకు యువత సిద్ధం కావాలి

ఆంధ్రాయూనివర్సిటీ :. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే విధంగా యువత సన్నద్ధం కావాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూసిబ్) రెండో సెమిష్టర్ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. సాంకేతికత ఆధారితంగా నడుస్తున్న సమాజానికి అనుగుణంగా అవసరమైన నైపుణ్యాలను అందింపుచ్చుకోవడం ఎంతో అవసరమన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, బిగ్ డేటా అనలటిక్స్ వంటి అంశాలను మిళితం చేస్తూ సంస్థ నిర్వహణ సులభతరం చేయాలని సూచించారు.

అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడే విధందా తమ సంస్థలను తీర్చిదిద్దే బాధ్యత యువ మేనేజ్మెంట్ నిపుణులపై ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి బోధనపై ఫీడ్బ్యాక్ను స్వీకరించారు. విద్యార్థులు మెదటి సెమిష్టర్ నిర్వహణపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆన్లైన్ బోధన, ముఖ్యంగా ఐఐఎం విశాఖపట్నం ఆచార్యులు బోధన చేసిన విధానానికి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

పుస్తక పరిజ్ఞానంతో పాటు వాస్తవిక సమాజంలో సంస్థల నిర్వహణ, సవాళ్లు, పనితీరును ఆకళింపు చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. దీనికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థి దశలోనే పొందే విధంగా ప్రయత్నం సాగాలన్నారు.

ఏయూఎస్ఐబి పరిపాలనాధికారి(ఏఓ) ఆచార్య ఎస్.సారాబంది వందన సమర్పణ చేశారు.

# దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీ

- క్విట్ ఇండియా డే స్ఫూర్తితో సేవ్ ఇండియా డే
- తహశీల్ధారు కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా

కో డ్
లుగా




పెద్దాపురం : దేశాన్ని అన్ని విధాలుగా నాశనం చేస్తున్న బిజెపి విధానాలపై ఉద్యమించాల్సిన తరుణం ఆశన్నం అయ్యిందని సేవ్ ఇండియా కార్యక్రమంలో నాయకులు పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా డే స్ఫూర్తితో దేశవ్యాపితంగా జరుగుతున్న సేవ్ ఇండియా డే కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం తహశీల్దారు కార్యాలయం ఎదుట సిఐటియు పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి దాడి బేబి అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు నాయకులు చింతల సత్యనారాయణ, డి.క్రాంతి కుమార్లు ప్రసంగించారు. దేశాన్ని నాడు ముక్కలు ముక్కలుగా విభజించి దోచుకున్న బ్రిటిషువాడికి వారసులుగా నేడు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ముక్కలు ముక్కలుగా అమ్మేస్తున్నారని అన్నారు. తెలుగు ప్రజల త్యాగాల వారసత్వంగా వచ్చిన విశాఖ ఉక్కును అమ్మేస్తానంటూ బిజెపి మాట్లాడడం అంటే ప్రభుత్వ రంగం పట్ల, తెలుగు ప్రజల పట్ల ఎంత చిన్నచూపో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఎల్.ఐ.సి, ఎయిర్ పోర్ట్లు, రైల్వే, బ్యాంకులు, సహజవనరులను కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని అన్నారు. అధికారంలోకి రావడానికి ప్రజలే దేవుళ్ళంటూ ప్రకటించి నేడు దేవుడి పేరుతో రాజకీయం చేసే పని ప్రారంభించారని అన్నారు. కార్మికుల పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను రద్దు చేసి మార్చేశారని అన్నారు. కనీసం కంపెనీల ముందు ధర్నాలు, నిరసనలు తెలియజేయకూడదంటూ మాట్లాడడం అంటే ఎంత దుర్మార్గానికి బిజెపి వడిగట్టిందో అర్థం చేసు కోవచ్చని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షే పథకాలను రద్దు చేసి ఆసెస్ను వాడేసుకునే పనిలో నాడు టిడిపి, నేడు వైసిపి పడ్డాయని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కోసమే అంటూ స్వచ్ఛ సర్వక్షణ పేరుతో చెత్తపైన డబ్బులు దండుకునే చెత్తపనులు చేస్తుందని అన్నారు. అంగన్వాడీ, ఆశ, యానిమేటర్, మధ్యాహ్నో బోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేసారు. దేశవ్యాపిత ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి గంగాధర్, బల్ల రాంబాబు, మేడిశెట్టి ధర్మరాజు, బల్ల వీరబాబు, బోదిరెడ్ల బాబి, గోపిశెట్టి రవి, మేడిశెట్టి విజయ్. మూర్తి శీను, కర్రశివ, గుండ్ర రమణ, మాగాపు నాగు, రేలంగి వెంకట్రావు, బ్రహ్మమణి, అన్నపూర్ణ, నాగమణి, దీవెన, సత్యవతి, లోవకుమారి, లక్ష్మీ, రాజమండ్రపు రామారావు, ఆదిరెడ్డి శ్రీను, జాజిమొగ్గల శ్రీను, గడపా వీరబాబు, చింతల సత్య నారాయణ, ఎస్.శ్రీనివాస్, స్వామి, వీరనాగు ప్రజానాట్య మండలి కళాకారులు డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, ఎమ్.రాంబాబు, కేదారి నాగు, గరగపాటి పెంటయ్య, సిరపురపు మరిడియ్య, కూనిరెడ్డి అప్పన్న తదితరులు అభ్యుదయ గీతాలను ఆలపించారు.

# నేడు సత్యదేవుని 131వ ఆవిర్భావ దినోత్సవం

## - శ్రీ సత్యదేవుని ఆలయ విశిష్టత










అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవుడు పిలిస్తే పలికే దైవంగా పేరుపొందిన శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రత్నగిరి అనే కొండపై అన్నవరంలో నిర్మించారు.ఈ ఆలయ నిర్మాణం అయి ఒక శతాబ్దము పైగా మాత్రమే ఐనా చాలా ప్రాశ్యస్త్యాన్ని, ప్రాముఖ్యతను పొందింది. సమీపంలో పంపా నది హొయలొలుకుతూ పారుతుంటుంది.కొండపై నెలకొని ఉన్న ఈ దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామిని దర్శించేందుకు గుడివరకు ఘాట్ రోడ్డు నిర్మించారు.మెట్లు గుండా కూడా వెళ్ళవచ్చు.ఇక్కడ సామూహికంగా వందలాది దంపతులు కూర్చుని ఒకేసారి సత్యనారాయణస్వామి వ్రతాన్ని కనుల పండువగా చేసికొంటూ ఉండటం ఒక ప్రత్యేకత. ఇతి హాసాల ప్రకారం అడిగిన వరాలను తీర్చే దేవుడు అన్నవరం దేవుడు అంటారు. స్థలపురాణం ప్రకారం పర్వతశ్రేష్ఠులలో ఒకడైన మేరు పర్వతం ఆయన భార్య మేనక శ్రీమహావిష్ణువు గురించి తపం ఆచరించి విష్ణువు అనుగ్రహంతో ఇద్దరు కొడుకులను పర్వతాలుగా పొందుతారు. ఒకడేమో భద్రుడు, ఇంకొకడు రత్నకుడు.భద్రుడు విష్ణుమూర్తిని గురించి తపస్సు చేసి శ్రీరామచంద్రమూర్తి కి నివాస స్థానమైన భద్రాచలంగా మారుతాడు.రత్నకుడు అనే ఇంకో కొడుకు కూడా విష్ణువు గురించి తపమాచరించి మెప్పించి మహావిష్ణువు శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామిగా వెలసే రత్నగిరి, లేదా రత్నాచలం కొండగా మారుతాడు. గోరస గ్రామ ప్రభువు శ్రీ రాజా ఇనుగంటి వేంకటరామారాయణిం బహద్దరు వారి ఏలుబడిలో అరికెంపూడి దగ్గర అన్నవరం అనే గ్రామం ఉంది.అక్కడ ఈరంకి ప్రకాశరావు అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన మహా భక్తుడు. ఒకనాడు శ్రీమహావిష్ణువు వీరికీ,శ్రీ రాజా ఇనుగంటి వేంకటరామారాయణిం బహద్దరు వారికీ ఏక కాలంలో కలలో కనపడి "రాబోవు శ్రావణ శుక్ల విదియా మఖా నక్షత్రములో గురువారము నాడు రత్నగిరిపై వెలుయుచున్నాను.నీవు నన్ను శాస్త్రనియమానుసారము ప్రతిష్టించి సేవించుము" అని చెప్పి మాయమయ్యారు. మరునాడు ఇరువురు కలసి, తమకు వచ్చిన కలను చెప్పుకొని ఖరనామ సంవత్సర శ్రావణ శుక్ల పాడ్యమి నాటికే అందరు అన్నవరం చేరుకున్నారు. అక్కడ స్వామివారి కొరకు వెదుకుతుండగా ఒక అంకుడు చెట్టు కింద పొదలో స్వామి వారి పాదముల మీద సూర్యకిరణములు పడ్డాయి. వెంటనే వారు ఆ పొదను తొలగించి,స్వామి విగ్రహాన్ని రత్నగిరి కొండ పైకి తీసుకొని పోయి,కాశీ నుండి తెచ్చిన శ్రీమత్రిపాద్విభూతి మహావైకుంఠనారాయణ యంత్రాన్ని విష్ణుపంచాయతన పూర్వకంగా సాధారణ శకం 1891 ఆగష్టు 6 వ తేదీని (శాలివాహన శకం 1813) ప్రతిష్ఠించారు. ఆలయాన్ని సా.శ.1934 లో నిర్మించారు.పంచాయతనం ఉండటం చేత దానికి ప్రతీకగా ముందు గణపతి,శంకరుల చిహ్నములు గలవి, శూల శిఖరములతో ఉన్నాయి.అయిన రెండు చిన్న విమాన గోపురాలు,మధ్యగా ప్రధాన విమాన గోపురం, వెనుకగా ఆదిత్య దేవతా, అంబికా దేవతా ప్రతీకలగు చక్రశిఖరములు ఉన్న మరి రెండు విమాన గోపురాలూ ఉన్నాయి.ఒకే చోట ఇన్ని విధములైన భిన్న దేవతా చిహ్నాలు ఉండటం అపురూపం.

రత్నగిరి కొండల పై శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి ప్రధాన దైవం. శ్రీ సీతారాముల వారి గుడి, వనదుర్గమ్మ గుడి,కనక దుర్గమ్మ గుడి కూడా ఈ రత్నగిరి కొండపై సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్నాయి.కొండ క్రింద గ్రామ దేవత నేరేళ్ళమ్మ వారి గుడి కూడా ఉందిపంపా నది నది ఒడ్డున ఉన్న రత్నగిరి మీద ఈ ఆలయం సముద్ర మట్టానికి 300 అడుగుల ఎత్తులో ఉంది.ఈ గుడికి పాదచారులు చేరు కోవడానికి 460 మెట్లు ఉన్నాయి.ప్రధాన ఆలయం రథాకారంలో ఉండి,నాలుగు దిక్కులలో నాలుగు చక్రాలతో ఉంటుంది.ప్రధాన ఆలయానికి ఎదురుగా కళ్యాణ మండపం ఉంటుంది.ఈ కళ్యాణ మండపం ఆధునిక నిర్మాణ చాతుర్యానికి ఒక మచ్చుతునక. వనదుర్గ ఆలయం,రామాలయాలు ప్రక్కన కనిపిస్తూ ఉంటాయి. ఆలయ రూపం,అగ్ని పురాణంలో చెప్పబడినట్లు, ప్రకృతిని తలపిస్తూ ఉంటుంది. ఈ ఆలయం ఆ ప్రకారం రెండు అంతస్తులలో నిర్మింపబడింది.క్రింది భాగంలో యంత్రం పై అంతస్తులో స్వామి విగ్రహాలు ఉన్నాయి. స్వామి విగ్రహం 4 మీటర్ల ఎత్తు ఉంది. క్రింద గర్భగుడి ఉన్న భాగాన్ని విష్ణుమూర్తిగా అర్చిస్తారు. మధ్యభాగంలో ఉన్నదానిని శివునిగా పూజిస్తారు.మూలవిరాట్టు అంతా ఏక విగ్రహంగా ఉండి త్రిమూర్తులుగా పూజిం ప బడడం ఇక్కడి విశేషం. త్రిపాద విభూతి నారాయణ ఉపనిషత్తులో వర్ణింపబడిన యంత్రం ఇక్కడ ఉంది. ఏ దేవాలయాలలో లేని కాలమాన గడియారము( ఫలాభా యంత్రం సూర్య కిరణాలతో చెప్పబడే) ఇక్కడ ఉంది.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

## స్పందనలో అధికారులను ఆదేశించిన జేసీ వేణుగోపాలరెడ్డి

## ప్రజల నుంచి 280 వినతులు స్వీకరించిన అధికారులు





విశాఖపట్నం : స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని జేసీ వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి వివిధ సమస్యలపై 280 వినతులు అందాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కారమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు.

**ఆగస్టు 15 వేడుకల ఏర్పాట్లపై సమీక్ష**

స్పందన కార్యక్రమం అనంతరం ఆగస్టు 15 వేడుకులకు సంబంధించి జరుగుతున్న, జరిగిన ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో జేసీ వేణుగోపాలరెడ్డి సమీక్షించారు. వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని, కోవిడ్ నిబంధనలు పాటించాలని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు ముందుగా చేసుకోవాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వేడుకులను సజావుగా నిర్వహించాలని సూచించారు.

**16వ తేదీ నుంచి జరగాల్సిన ఆర్మీ ర్యాలీ వాయిదా**

ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగాల్సిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని వేణుగోపాలరెడ్డి తెలిపారు. తదుపరి ర్యాలీ నిర్వహించే తేదీలను మళ్లా ప్రకటిస్తామని జేసీ పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు.

కార్యక్రమాల్లో జేసీలు అరుణ్ బాబు, గోవిందరావు, డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీవో పెంచెల కిశోర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెట్రో టాక్స్ రద్దుతో వ్యవస్థపై

# విశ్వాసం పెరుగుతుంది

## టాక్సేషన్ చట్టాల సవరణ బిల్లుపై చర్చలో విజయసాయి రెడ్డి



న్యూఢిల్లీ : రెట్రోస్పెక్టివ్ టాక్స్ రద్దుతో పలు విదేశీ సంస్థలకు మన దేశ పన్నుల వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. రెట్రో టాక్స్ రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. టాక్సేషన్ చట్టాల సవరణ బిల్లుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని ప్రకటించారు. రెట్రో టాక్స్ కారణంగా ప్రభుత్వానికి వివిధ సంస్థలతో అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న వివాదాలను ప్రస్తావిస్తూ ఈ బిల్లు వలన ప్రభుత్వానికి లిటిగేషన్ ఖర్చులు కలిసిరావడంతోపాటు విదేశీ కంపెనీలకు ప్రభుత్వానికి మధ్య విశ్వాసం క్రమేపీ మరింత పాదుకొంటుందని అన్నారు. ఈ చర్య వలన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై గణనీయమైన ప్రభావం చూపుతుందని అన్నారు. రెట్రో టాక్స్ రద్దు చేయాలని నిర్ణయించిన ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలసీతారామన్‌ను ఆయన అభినందిస్తూనే ఒక ముఖ్య సూచన చేశారు. భవిష్యత్తులో ఎట్టి పరిస్థితులలోను ఆదాయ పన్ను చట్టంలో మళ్ళీ ఇలాంటి రెట్రో టాక్స్ ప్రతిపాదన తీసుకురావద్దని ఆమెను కోరారు. రెట్రో టాక్స్ వలన ఏర్పడే వివాదాలు ఏళ్ళ తరబడి న్యాయ స్థానాలలో కొనసాగే పరిస్థితిని మళ్ళీ కల్పించవద్దని విజ్ఞప్తి చేశారు. భారత ఆస్తుల పరోక్ష బదిలీపై వచ్చే కేపిటల్ గెయిన్స్‌పై రెట్రో టాక్స్ విధింపు ఆదాయ పన్ను చట్టంలోని నిబంధనలకు లోబడి లేదని సవాలు చేస్తూ వోడాఫోన్ దాఖలు చేసిన కేసుపై సుప్రీం కోర్టు తీర్పునిస్తూ వోడాఫోన్ వాదనను సమర్థించింది. దీంతో కోర్టు తీర్పును పక్కన పెడుతూ 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం టాక్సేషన్ చట్టానికి సవరణ చేసిందని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. విదేశీ పెట్టుబడిదారులు, సంస్థలు అప్పట్లో ఈ సవరణను తీవ్రంగా దుయ్యబట్టినా ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళింది. ఫలితంగా వోడాఫోన్, కెయిర్న్ ఎనర్జీ వంటి అనేక సంస్థలు రెట్రో టాక్స్‌పై దేశ, అంతర్జాతీయ న్యాయ స్థానాలను ఆశ్రయించాల్సి వచ్చిందని అన్నారు. రెట్రో టాక్స్ రద్దు చేసే ఈ బిల్లు వలన ఏళ్ళ తరబడి అంతర్జాతీయ న్యాయస్థానాలలో కొనసాగుతున్న వివాదాలను ప్రభుత్వం ఆయా సంస్థలతో సామరస్యంగా పరిష్కరించుకునే వీలు కలుగుతోందని అన్నారు. ఇటీవల కెయిర్న్ ఎనర్జీ కేసులో అంతర్జాతీయ ట్రైబ్యునల్ జారీ చేసిన అవార్డు ప్రకారం భారత ప్రభుత్వం ఆ సంస్థకు 1.7 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ బిల్లు వలన కెయిర్న్ ఎనర్జీ వివాదం సామరస్యంగా పరిష్కారమై ప్రజాధనం ఆదా అయ్యే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ వివాదం కారణంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులలో మళ్ళీ విశ్వాసం పాదుకుంటుందని అన్నారు. అయితే కేవలం 2012కు ముందుగానే కాకుండా ఈమధ్య కాలంలో కూడా రెట్రో టాక్స్ విధించకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు. రెట్రో టాక్స్‌ను గతంలోనే వదిలేసి దేశానికి దండిగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చేలా ప్రోత్సహించాలని కోరారు.

# డయల్ యువర్ 'మేయర్' మరియు 'స్పందన' కార్యక్రమములు నిర్వహించిన మేయర్





విశాఖపట్నం : డయల్ యువర్ మేయర్ కార్యక్రమంనకు 26 ఫోన్ కాల్స్, స్పందనలో 41 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు "స్పందన" కార్యక్రమం జివిఎంసి కమిషనర్ డా. జి. సృజనతో కలసి నిర్వహించారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో రెండవ జోనుకు 02, మూడవ జోనుకు 02, నాలుగవ జోనుకు 01, అయిదవ జోనుకు 04, ఆరవ జోనుకు 09, ఏడవ జోనుకు 04, ఎనిమిదవ జోనుకు 03, ఇతరులు 01, మొత్తము 26 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 41 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 01, రెండవ జోనుకు 02, మూడవ జోనుకు 12, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 03, ఆరవ జోనుకు 04, ఎనిమిదవ జోనుకు 03, మెయిన్ ఆఫీసు నకు 12, మొత్తము 41 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ.వి.రమణి, డా. వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసిదేవ రెడ్డి, డి.సి.(ఆర్) నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఎ.డి.హెచ్. ఎం. దామోదర రావు, యు.సి.డి.(పి.డి.) వై. శ్రీనివాస రావు, ఎఫ్.ఎ ఏ.ఒ. మల్లికాంబ, సిటీ ప్లానర్ ప్రభాకర్, డి.సి.పి. నరేంద్ర, పర్యవేక్షక ఇంజినీర్లు వినయ్ కుమార్, కె.వి.ఎన్.రవి, గణేష్ బాబు, రాజా రావు, వేణు గోపాల్, శివ ప్రసాద్ రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పోలవరం ఖర్చులు మేమే భరిస్తాం: కేంద్రం

దిల్లీ: 2014 ఏప్రిల్ నుంచి పోలవరం నిర్మాణ ఖర్చులను వంద శాతం తామే భరిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. తెదేపా సభ్యుడు కనకమేడల ప్రశ్నకు.. జలశక్తి శాఖ సహాయమంత్రి ప్రహ్లాద్‌సింగ్ పార్లమెంటులో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. పోలవరం నిర్మాణాన్ని తమ తరఫున రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందన్నారు. రాష్ట్రం చేసిన ఖర్చుల బిల్లులను పరిశీలించాక నిధులు రియంబర్స్ చేస్తామని తెలిపారు. పీపీఏ, సీడబ్ల్యూసీ సిఫారసుతో ఆర్థికశాఖ బిల్లులు రియంబర్స్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు రూ.11,600 కోట్లు పోలవరానికి రియంబర్స్ చేసినట్లు మంత్రి ప్రహ్లాద్‌సింగ్ పార్లమెంటుకు వెల్లడించారు. బోర్డు ఆదేశాలు బేఖాతరు

జలవిద్యుత్‌పై కృష్ణాబోర్డు ఆదేశాలను తెలంగాణ పట్టించుకోలేదని కేంద్రం పేర్కొంది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ వెల్లడించింది. తెలం గాణ ఏకపక్షంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు ఏపీ సీఎం లేఖ రాశారని గుర్తు చేసింది. శ్రీశైలం ఎడమ కేంద్రంలో ఉత్పత్తి ఆపాలని జూన్ 17న బోర్డు ఆదేశించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం బేఖాతరు చేసిందని తెలిపింది.

# విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు సీతమ్మధార పార్టీ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయం విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడే కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు.శంకర రావు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ , 14 వార్డు కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా రెండవసారి నియమితులయ్యాక మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వైవీ సుబ్బారెడ్డి దంపతులు.

# హరిత పై ధ్వజమెత్తిన టీడీపీ



మధురవాడ/ఋషి కోండ: ప్రజావేదిక తో మొదలైన కూల్చివేతలు చివరకు ఎన్నో ఏళ్ళగ విశాఖ కీర్తిని పెంచిన ఋషికొండ హరిత టూరిజం రిసార్ట్ వరకు చేరిందని టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. అభివృద్దే లక్ష్యంగా గత తెలుగు దేశం ప్రభుత్వం నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చి, జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేస్తూ చేస్తుందని మండిపడ్డారు. ఋషి కోండ ఎపి టూరిజం హరిత రిసార్ట్ కూల్చివేతకు నిరసనగా సోమవారం జిల్లా టిడిపి నాయకులు బండారు సత్యనారాయణ, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీను కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున అక్కడకు చేరుకోని "తెలుగుదేశం కట్టడం" జగన్ ప్రభుత్వం కూల్చటం అనే నినాదాలతో ప్రాంగణాన్ని వేడిక్కించారు అనంతరం కూల్చివేసిన కట్టడాలను వారు పరిశీలించారు. ఈ సందరభంగా బండారు సత్యనారాయణ మాట్లాడుతూ ఋషి కోండ భీచ్ లో హరిత రిసార్ట్ ఎంతో ఆహ్లాదకరంగా భీచ్ వ్యూ తో ఉండే ఈ పర్యాటక ప్రాంతాన్ని కూల్చివేయటం అమానుషంమని. తమ ప్రభుత్వం 1997 లో 40,50 సంవత్సరాలైన ఎంతో ధృడంగా ఉండేటట్టు నిర్మించామని. కాని సంపదను పెంచటం చేతకాని ముఖ్యమంత్రి ఈ రెండు సంవత్సరాలలో కూల్చటం తప్ప ఒక్క శంకుస్థాపనైనా చేపట్టలేదని ఎద్దవా చేసారు, విజయశాయిరెడ్డి కూతురు కోసం ఆమే స్వలాభం కోసమే రిసార్ట్ ని కూల్చటం అన్యామన్నారు. పల్లా శ్రీనివాసు మాట్లాడుతూ ఋషికొండ సముద్ర తీరంలో అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఈ భవానాలను కూల్చి వేయటం దారణమని, విజయసాయి రెడ్డి వాళ్ళు ఉన్నంత కాలం ఇలాగే ఉంటుందని అన్నారు. స్థానిక, భీమిలి నియోజకవర్గం ఎంఎల్ఏ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఒక రబ్బరు స్టాంపు లా వ్యవహరిస్తున్నారని, కనీసం ఈ టూరిజం బిల్డింగ్ కూల్చివేయటం ఆయనకు తెలియదేమోనని వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో భీమిలి ఇంచార్జ్ కొరడా రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మోళ్ళు లక్ష్మణ్ రావు, గొల్లంగి ఆనందబాబు, బోయి వెంకట రమణ, రమాదేవి, గంట నూకరాజు, దొరబాబు, గోపి, వాండ్రాసి అప్పలరాజు కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

# పార్టీ కోసం పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు



మద్దిలపాలెం : విశాఖ వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ని శివాజిపాలెం నివాసంలో విశాఖ లీగల్ సెల్ ప్రెసిడెంట్ గా నియమితులైన కరణం కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ ప్రెసిడెంట్ జి. ఏం రెడ్డి పాల్గొన్నారు.



ఆంధ్ర యూనవర్సిటీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ గా నియమితులైన ప్రొఫెసర్ చౌదరి అప్పారావుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా. సనపల రవీంద్ర భరత్

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com